# 2034 వరకూ నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

### విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడింది

### ప్రపంచ స్థాయి విద్యావ్యవస్థ ఉండాలనేది లక్ష్యం

### రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..

### విద్యలో నాణ్యత పెరగాలి, పిల్లలకు పౌష్టికాహారం అందాలి

### తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరే

### వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు.

### ప్రతీ విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు చేస్తున్నాం

### ప్రపంచంతో పోటీ పడాలంటే

### ఈ విద్యా నాణ్యత సరిపోదు..

### ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుంది

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. తెలంగాణలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) ఎంసీహెచ్ఆర్డీ(వీజ=ఽ=ణ)లో ఫిన్‌లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌చేంజ్' కార్యక్రమంలో భాగంగా ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో లేకపోతే సమాజంలో వెనకపడిపోతున్నారని వెల్లడించారు. విద్యార్థులను సమాజంలో గొప్పగా నిలబెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయులకు ఉందని కొనియాడారు. ప్రతీ విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు తాము చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు.. పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వేల్‌లో ఆ స్కూల్లోనే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చదువుకున్నారని ప్రస్తావించారు. నవోదయకు స్ఫూర్తి సర్వేల్ గురుకులమని చెప్పుకొచ్చారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదని అభిప్రాయపడ్డారు. ప్రపంచం ఇంకా మెరుగైన నాణ్యమైన విద్య ఆశిస్తుందని




ఉపాధ్యాయుల బృందం పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

#### రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..

జవాహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు వేసిన పునాదులతో ఇప్పుడు మన దేశంలో లైఫ్‌స్పాన్ పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇక్కడి పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలని చెప్పారు. విద్యలో నాణ్యత పెరగాలని, పిల్లలకు పౌష్టికాహారం అందాలని సూచించారు. తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరేనని.. వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు. విద్య విషయంలో బాధ్యత తీసుకోవాలని కేకేను అడిగానని చెప్పుకొచ్చారు. ఆయన సలహాదారుగా అనేక సూచనలు చేస్తున్నారని తెలిపారు. వెనకబా టుతనానికి కారణం చదువులేకపోవడమేనని చెప్పుకొచ్చారు. చదువుకున్న ఎస్సీలు సమాజంలో మంచి స్థానంలో ఉన్నారని వివరించారు. ఆస్తులున్నా.. చదువు తెలిపారు. నేర్చుకోవడమే కాదని.. నేర్చుకున్న వాళ్లతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని అన్నారు. జర్మన్, జపాన్, సౌత్ కొరియా, చైనా లాంటి దేశలతో ఇక్కడి విద్యార్థులు పోటీ పడాలని సూచించారు. బదిలీలు, ప్రమోషన్లు అన్నీ అడగకుండానే తాము ఇచ్చామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల సమస్యలు తనకు వదిలేయాలని అన్నారు. వారి సమస్యలను తాను పరిష్కరిస్తానని మాటిచ్చారు. 2023 వరకు ఒకటో తేదీనే జీతాలు పడ్డాయా? అని ప్రశ్నించారు. ఈ మూడేళ్లు తెలంగాణను సక్రమంగానే నడిపించానని స్పష్టం చేశారు. ఎక్కడా ఆగం కాలేదని.. కలగాపులగం చేయలేదని తెలిపారు. ప్రతి విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. 2014-23 మధ్య డ్రాపౌట్స్ పెరిగాయని వివరించారు. 2023-26 వరకు డ్రాపౌట్స్ తగ్గి అడ్మిషన్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. విద్యాశాఖలో తాము తెచ్చిన సంస్కరణలే ఇందుకు కారణమని వెల్లడించారు. క్రమశిక్షణ లేకపోతే ఎంత తెలివి ఉన్నా పనికిరారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తే.. అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారు? : ఖర్గే

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. గురువారం రాజ్యసభలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి ఖర్గే స్పష్టం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేయాలి? అని మోదీ సర్కారును ఆయన నిలదీశారు. పేపర్ లీక్ అనేది తలదించుకోవాల్సిన అంశమని ఖర్గే అభివర్ణించారు. 2024లోనే ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలుపు తప్ప విద్యార్థులపై ప్రేమ లేదని కేంద్ర వైఖరిని ఎండగట్టారు. బిహార్‌లో ఆందోళనకు దిగిన విద్యార్థులపై తుపాకులు ఎక్కుబెట్టారని విమర్శించారు. ఆందోళన చేసిన యువత ఉగ్రవాదులు కాదు కదా? అని కేంద్రానికి ఖర్గే చురకలంటించారు.

## బీజేపీలో చేరాలని.. లేదంటే కుటుంబాన్ని చంపేస్తామంటూ..: దీప్కే

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరాలని కొందరు బెదిరిస్తున్నారని ఆరోపించారాయన. కాషాయం పార్టీలో చేరకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారన్నారు. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు. అయితే.. ఈ బెదిరింపులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు దీప్కే తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారిపై ఇలా బెదిరింపులకు పాల్పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెల్లెట్ గన్స్ వినియోగంపై కూడా స్పందించారు దీప్కే. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెల్లెట్ గన్స్ ప్రయోగానికి సంబంధించిన విధానంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించాలని కోరారు. ప్రస్తుతం.. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## నీట్ పేపర్ లీక్ నిరసన.. పెల్లెట్ గన్స్ వాడకంపై సుప్రీంకోర్టు సీరియస్

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ నిరసనల సందర్భంగా విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించి నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఈరోజు (గురువారం) విచారణ చేపట్టింది. ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, నిరసనల నియంత్రణలో భద్రతా బలగాలు అనుసరించాల్సిన విధివిధానాలపై స్పష్టమైన ప్రోటోకాల్ రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈ కేసు విచారణ సందర్భంగా విద్యార్థులపై మెటాలిక్ పెల్లెట్లు ఉపయోగించారనే ఆరోపణలపై వాడీవేడి వాదనలు జరిగాయి. పెల్లెట్ గన్స్ వినియోగానికి సంబంధించి దేశవ్యాప్తంగా ఒకే విధమైన స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. జులై 20వ తేదీన జంతర్ మంతర్ ప్రాంతంలో మోహరించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రయోగించిన అమ్యునిషన్‌కు సంబంధించిన అన్ని లాగ్స్, రికార్డులను భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. భవిష్యతు విచారణలో అవి కీలక ఆధారాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బాగ్చీ మాట్లాడారు. పెల్లెట్ గన్స్‌ను పూర్తిగా నిషేధించడం సాధ్యం కాదని, అయితే వాటి ప్రయోగానికి కచ్చితమైన నిబంధనలు, నియంత్రణలు తప్పనిసరిగా ఉండాలని వ్యాఖ్యానించారు. ఈ నిరసనల్లో హింసను ప్రేరేపించే వ్యక్తులను నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ విధానం అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అదే సమయంలో, నిరసనల సమయంలో గాయపడిన విద్యార్థులకు తక్షణ వైద్య సహాయం అందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. గాయపడిన వారందరికీ అవసరమైన చికిత్స, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించిన తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం,

గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు(గురువారం) జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో - లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## రెండు రోజులుగా వర్షాలు.. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాల్సిందే: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## మాజీ సిఎం నితీష్ కుమార్ ఇంటి వద్ద కాల్పులు.. ఇద్దరికి గాయాలు

పాట్నా:

బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని బక్తియార్‌పూర్‌లో గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరపడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కాల్పుల ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నివాసం ముందు ఉన్న రహదారిపై, బక్తియార్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు కేవలం 50 మీటర్ల దూరంలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. బుధవారం బక్తియార్‌పూర్‌లోని దేదార్ గ్రామానికి చెందిన విశాల్ కుమార్, అభిషేక్ కుమార్ 'స్టెయిర్ ఘాట్' వద్ద గంగా హారతిలో పాల్గొని తిరిగి మోటార్‌సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. దుండగులు ఆ ఇద్దరి కోసం కాపు కాశారని పోలీసులు తెలిపారు. వారు అక్కడికి చేరుకోగానే, దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపి, ఇద్దరినీ తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పరారయ్యారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. నిందితుల కోసం గాలింపు చర్యలు కూడా చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఉదయ్ కృష్ణారెడ్డి రిమాండ్ రిపోర్టులో వెలుగులోకి కీలక అంశాలు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన కృష్ణారెడ్డి ప్రస్తుతం చంచల్‌గూడా జైల్లో ఉన్నాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ముందుగా ఇద్దరికీ పరిచయం ఏర్పడిందని.. ఆ తర్వాత జాతీయ పోలీస్ అకాడమీలో వారు దగ్గరయ్యారని పోలీసులు తెలిపారు. ఉదయ్ జీవిత చరిత్ర చూసి ట్రైనీ ఐపీఎస్ అధికారిని పరిచయం పెంచుకున్నారని వెల్లడించారు.

### ఐపీఎస్ అధికారినిపై ఉదయ్ కృష్ణారెడ్డి దాడి చేశాడు..

మహిళా ట్రైనీ ఐపీఎస్, ఉదయ్ కృష్ణారెడ్డి మధ్య చాలాకాలం పాటు సంబంధాలు కొనసాగాయని పోలీసులు రిమాండ్ రిపోర్టులో చెప్పుకొచ్చారు. కొన్ని రోజుల తర్వాత వీరి మధ్య విభేదాలు వచ్చాయని తెలిపారు. ఇతరులతో మాట్లాడితే లేడీ అధికారిని ఉదయ్ విపరీతంగా వేధించేవారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ట్రైనీ ఐపీఎస్ అధికారినిపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ పోలీస్ అకాడమీలో వీరు విడిపోయారని వెల్లడించారు. ముస్సోరీలో జరిగిన ట్రైనింగ్‌లో మళ్లీ మహిళా ట్రైనీ ఐపీఎస్, ఉదయ్ కృష్ణారెడ్డి కలుసుకున్నారని పోలీసులు తెలిపారు.

### అనుమానంతో వేధించేవాడు..

అప్పటినుంచి వీరి మధ్య సంబంధాలు కొనసాగాయని పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. కొద్దిరోజులు బాగానే ఉన్నా తర్వాత మహిళా ట్రైనీ ఐపీఎస్‌ను ఉదయ్ కృష్ణారెడ్డి తరచూ అనుమానంతో వేధించేవాడని చెప్పారు. ఉదయ్ కృష్ణారెడ్డి తీరుతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయని వెల్లడించారు. మళ్లీ ఎమోషనల్‌గా ఆమెకు దగ్గరయ్యారని అన్నారు. ఐదుసార్లు మహిళా ట్రైనీ ఐపీఎస్‌ను కొట్టాడని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత కూడా అతని తీరు మారలేదని.. అనంతరం వారిద్దరి మధ్య మళ్లీ విభేదాలు వచ్చాయని తెలిపారు. నేషనల్ పోలీస్ అకాడమీలో అధికారులకు ఇంటర్నల్‌గా మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారని పోలీసులు వెల్లడించారు.

### మరికొంత మంది అమ్మాయిలతో ఉదయ్ కృష్ణారెడ్డి చాటింగ్..

మహిళా ట్రైనీ ఐపీఎస్‌కు మే నెలలో వివాహం జరిగిందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. ఆ వివాహం తర్వాత ఉదయ్ కృష్ణారెడ్డి నుంచి మరింతగా ఆమెకు వేధింపులు పెరిగాయని చెప్పుకొచ్చారు. దీంతో మహిళా ట్రైనీ ఐపీఎస్ తన భర్త సహకారంతో హైదరాబాద్ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ క్రమంలోనే మరికొంత మంది అమ్మాయిలతో ఉదయ్ కృష్ణారెడ్డి చాటింగ్ చేసినట్లుగా గుర్తించామని చెప్పారు. చాలామంది యువతులను ఉదయ్ వేధించారని పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌తోపాటు తన స్వగ్రామంలో కూడా కొంతమంది అమ్మాయిలను ఉదయ్ వేధించారని వెల్లడించారు. పోలీస్ అకాడమీలో ఉన్న ట్రైనింగ్‌లో మహిళా ఐపీఎస్ అధికారులను కూడా ఉదయ్ కృష్ణారెడ్డి వేధించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# మహిళా కోర్టును ఆశ్రయించిన జోగి కుటుంబ సభ్యులు

**విజయవాడ,**

తమను అరెస్ట్ చేయొద్దంటూ మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ కుటుంబ సభ్యులు విజయవాడ మహిళా కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వరకట్న వేధింపులు, హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన మహిళా కోర్టు.. కౌంటరు దాఖలు చేయాలని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. జోగి రమేశ్, ఆయన కుటుంబసభ్యులపై ఆయన పెద్ద కోడలు జోగి మేఘన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో హత్యాయత్నం, గృహహింస, వరకట్న నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో నిందితులుగా జోగి రమేష్, అతని సోదరుడు రాము, సోదరి రమ కుటుంబసభ్యులు 11 మందిని చేర్చారు. జోగి రాజీవ్, రమేష్, శకుంతల, రోహిత్, ప్రియాంక, జోగి రాము, అతని ఇద్దరు కుమారులు రాకేష్, పాండు, స్వామి, రమ, సాయి పేర్లను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# మంగినపూడి బీచ్ రోడ్డుకు అనుమతించండి

## కేంద్రమంత్రి గడ్కరీని కోరిన మంత్రి కొల్లు రవీంద్ర

**న్యూఢిల్లీ,**

బందరు పోర్టు నుంచి మంగినపూడి బీచ్ మీదుగా రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిశారు. ఈ సమావేశంలో చర్చించిన విషయాల గురించి మీడియాకు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.150 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించాలని మంత్రి సూచించారు. ప్రతిపాదిత రోడ్డు ప్రభుత్వ భూముల గుండా వెళుతున్నందున భూసేకరణ సమస్య లేదని తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయితే జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా మారుతుందని చెప్పుకొచ్చారు. పోర్ట్ ద్వారా ఎగుమతి, దిగుమతి, కంటైనర్ ట్రాఫిక్ ఊపందుకుంటుందని వెల్లడించారు. మచిలీపట్నం ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్ పార్కులు, క్లస్టర్‌లకు సానుకూలంగా మారుతుందని మంత్రి వివరించారు. మంగినపూడి బీచ్‌కు రోడ్డు సదుపాయం పెరిగితే పర్యాటకాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం నుంచి బంటుమిల్లి వరకు 20 కిలోమీటర్ల రోడ్డుకు ఆమోదం తెలపాలని విన్నవించారు. ఈ రోడ్డు పూర్తయితే పోర్టు, పారిశ్రామిక, పర్యాటక, లాజిస్టిక్స్ అభివృద్ధికి ప్రయోజనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

## నకిలీ వెబ్‌సైట్ గుర్తించిన టిటిడి అధికారులు

**తిరుమల**

:తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేరుతో సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా ఫేక్ వెబ్‌సైట్ రూపొందించి, భక్తులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి, అర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఈ ఫేక్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసేందుకు ప్రయత్నించే భక్తుల నుంచి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఆన్‌లైన్ చెల్లింపులు సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా డిజైన్ చేయడంతో చాలామంది భక్తులు ఇది అసలైన వెబ్‌సైట్‌గా భావించి మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల విషయంలో ఇప్పటికే పలుమార్లు టీటీడీ భక్తులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం, అర్జిత సేవలు, వసతి, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు వంటి అన్ని బుకింగ్‌లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తెలియని లింకులు, అనధికార వెబ్‌సైట్లను నమ్మొద్దని టీటీడీ అధికారులు సూచించారు. వెబ్‌సైట్ అడ్రస్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా లింకులు కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారులకు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్ మోసాల నుంచి బయటపడవచ్చని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

# మద్యం కేసులో కారుమూరికి చుక్కెదురు

## ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ,**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. నేరం జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, ఈ కేసులో కస్టోడియల్ దర్యాప్తు అవసరమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ మద్యం కుంభకోణంలో సుమారు రూ.350 కోట్ల ప్రజాధనం దారి మళ్లినట్లు ఆధారాలు ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి రావాల్సి ఉందని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితుడి విచారణ అవసరమని న్యాయస్థానం అభిప్రాయపడింది. కస్టోడియల్ దర్యాప్తు లేకుండా పూర్తిస్థాయిలో నిజాలను వెలికితీయడం కష్టమని పేర్కొంది. కారుమూరి నాగేశ్వరరావు తరఫు న్యాయవాదులు ముందస్తు బెయిల్ కోసం వాదనలు వినిపించినప్పటికీ, సుప్రీంకోర్టు వాటిని పరిగణనలోకి తీసుకోలేదు. దర్యాప్తు సంస్థలకు సహకరించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది.

# వాయుగుండ ప్రభావంతో వర్షాలు

## పలు జిల్లాల్లో జోరుగా వానలు

**హైదరాబాద్,**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఒడిశా, గంగానది పశ్చిమబెంగాల్ ప్రాంతాలపై కేంద్రీకృతమై పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మూడ్రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. అటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో మెదక్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు చెప్పారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 9.64 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 8.11 సెం.మీ, మెదక్‌లో 7.68 సెం.మీ, శంకరంపేటలో 6.71 సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా పాలెంలలో 6.90 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 6.14 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు వివరించారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, గురు, శుక్రవారాల్లోనూ బలమైన గాలుల కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ నినో కారణంగా జూన్, జూలైలో -49 సెం.మీ లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి. నిరుడు ఇదే సమయానికి 33.3 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

# నా దీక్షనే అనుమానిస్తారా...?

## కేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా విమర్శలపై సోనమ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన



**న్యూఢిల్లీ,**

దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనమ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలాంటి రహస్య ఒప్పందమూ చేసుకోలేదని, నిరసనకారుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారకూడదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు (ఔఇఇ÷ ÷ఔసనీబి।బబి). అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను కేంద్రమంత్రుల సమక్షంలో విరమించిన నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు. 'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చూపిస్తూ.. మీపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్రమంత్రుల సమక్షంలోనే ఎందుకు దీక్ష విరమించారు..? ఏం ఒప్పందం జరిగింది..? అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా..? ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా..? దిల్లీ ఎండలో రోడ్డు పక్కన కూర్చునే బదులు.. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది కచ్చితంగా ముఖ్యమైన విషయం. అయితే నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే నాకు ప్రాధాన్య అంశంగా అనిపించింది. అందుకే కేంద్రంతో చర్చల సమయంలో రాజీనామా గురించి నేను డిమాండ్ చేయలేదు. రాజీనామాను వ్యక్తిగతంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అనుకోవడం లేదు. దీన్ని కేంద్రం పెద్ద విషయంగా భావించడం లేదు. రాజీనామా అంశాన్ని నిరాకరించడం వల్ల అపారనష్టాన్ని చవిచూస్తోంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా విషయంలో ఎటూ తేల్చకుండా కేంద్రం ఎక్కువ కాలం నాన్చలేదు. కొన్నిరోజుల్లో మంత్రి రాజీనామా సమర్పిస్తారని నాకు తెలుసు. అందుకే ఆ విషయంలో నేను మరీ ఎక్కువ ఒత్తిడి చేయలేదు' అని వాంగ్‌చుక్ వివరించారు. దీక్ష కొనసాగిస్తున్న సమయంలో.. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్‌మంతర్ నుంచి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పరిస్థితులపై తాజాగా వాంగ్‌చుక్ స్పందించారు. ఆ ఆసుపత్రి జైలులా అనిపించింది. ఒక ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారు. చుట్టూ ఆంక్షలే. నేను నా గది నుంచి కూడా రాలేకపోయా. ఎవరిని కలవడానికి అనుమతించలేదు. ముగ్గురు బంధువులను మాత్రం నావద్దకు రానిచ్చారు అంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆయన భార్య గీతాంజలి దిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో.. అక్కడి నుంచి మేదాంత ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.

# జీవ వైవిధ్యంలో పులుల పాత్ర కీలకం

## అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంలు తెలిపిన పవన్

**అమరావతి,**

జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల పరిరక్షణలో భాగస్వాములైన ప్రకృతి ప్రేమికులందరికీ అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా ఏపీని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. నల్లమలలో పులి గర్జన శాశ్వతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పులి కేవలం మన జాతీయ జంతువు మాత్రమే కాదని, మన దేశ అటవీ సంపదకు, జీవ వైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు ప్రతీక అని ఉద్ఘాటించారు. ప్రపంచ పులుల దినోత్సవం 2010లో పులుల సంరక్షణ కోసం అంతర్జాతీయ సమాజం తీసుకున్న సంకల్పాన్ని మనకు గుర్తు చేస్తుందని తెలిపారు. అదే సమయంలో పులుల పరిరక్షణలో మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన తీరును గుర్తు చేస్తుందని అన్నారు. 'ప్రాజెక్ట్ టైగర్' వంటి దూరదృష్టితో కూడిన కార్యక్రమాల ఫలితంగా నేడు ప్రపంచంలోని పులుల్లో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశం సాధించిన అపూర్వ పర్యావరణ విజయానికి నిదర్శనమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఆగస్టులో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

## కసరత్తు చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్,**

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలను ఆగస్టులో నిర్వహించే అవకాశం ఉన్నది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇప్పటి వరకు సమావేశాలు జరుగలేదు. సాధారణంగా సమావేశానికి, సమావేశానికి మధ్య ఆరు నెలలు మించవద్దు. ఈ లెక్కన సెప్టెంబర్‌లోపు శాసనసభ సమావేశాలు జరుగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టులో కనీసం వారం రోజులపాటు శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 17 నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. లేక పోతే ఆగస్టు 24 నుంచి జరగవచ్చని అంటున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆదివారం కొన్ని జాతీయ మీడియా చానళ్లతో మాట్లాడుతూ.. ఆగస్టులో శాసనసభ సమావేశాలు పెడ్తామని, ఈ సమావేశాల్లో.. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీచేసే వారి కనీస వయోపరిమితిని 25 ఏండ్ల నుంచి 21 సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో మరికొన్ని తీర్మానాలు, బిల్లులు పెట్టే అవకాశం ఉన్నది. శాసనసభ, శాసనమండలిలో ఆధునీకరించిన భవన సముదాయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టులో ప్రారంభించనున్నారు. ఇటీవల శాసనసభకు వచ్చిన రేవంత్‌రెడ్డి.. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెంట్రల్ హాల్ సహా మంత్రుల చాంబర్ల పునర్నిర్మాణ పనులను ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.



# ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

## శాకంబరిగా దర్శనమిస్తున్న దుర్గమ్మ

**విజయవాడ,**

ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అలంరాంతో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణమంతా కూరగాయలతో అలకరించారు. ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా శాకంబరీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు పండి, దేశం సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రతి ఏడాది శాకంబరీ ఉత్సవాలను నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో శాకంబరీ దేవిగా దుర్గమ్మ దర్శనమిస్తారు. ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మ సన్నిధికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. అమ్మవారి ఒంటి మీద నుంచి తీసిన శాఖాలతో కదంబ ప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు పంపిణీ చేస్తారు. కదంబ ప్రసాదాన్ని స్వీకరిస్తే అనారోగ్యాలు పోయి ఆరోగ్యంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

## మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ,**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

# కొలరాడో రాష్ట్రంలో షాకింగ్ ఘటన

**న్యూయార్క్,**

అమెరికాలోని కొలరాడో రాష్ట్రంలో షాకింగ్ ఘటన జరిగింది. డెన్వర్‌లోని డెన్వర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఫ్రాంటియర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్రాంటియర్ ఎయిర్‌లైన్స్ విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో రన్‌వే దాటుతున్న ఓ వ్యక్తి ఒక్కసారిగా భద్రతా కంచెను దూకి విమానానికి అత్యంత సమీపంగా చేరుకున్నాడు. అదే సమయంలో టేకాఫ్ కోసం వేగం పెంచుతున్న ఎయిర్‌బస్ విమానం ఇంజిన్ అతడిని ఒక్కసారిగా లోపలకు లాగేసుకుంది. ఈ ఘటనలో ఆ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతడి శరీరం పైభాగం ఇంజిన్‌లో ఇరుక్కుపోవడంతో పరిస్థితి మరింత భయానకంగా మారింది. అనంతరం ఇంజిన్ నుంచి భారీగా మంటలు వెలువడ్డాయి. సమాచారం మేరకు ? ఈ ఘటన జరిగిన సమయంలో విమానం సుమారు గంటకు 139 మైళ్ల వేగంతో టేకాఫ్ దశలో ఉంది. ఈ దృశ్యాన్ని చూసిన విమానంలోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## విద్యార్థులకు తీర్పులు కాదు.. భరోసా కావాలి

పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు భారత విద్యా వ్యవస్థను వెంటాడుతున్న అతిపెద్ద సంక్షోభాల్లో ఒకటిగా మారాయి. ఏళ్ల తరబడి కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును క్షణాల్లో తలకిందులు చేసే ఈ దుర్వ్యవస్థకు కేవలం న్యాయపరమైన పరిష్కారాలు సరిపోవు. ప్రశ్నాపత్రం లీక్ అయిన తర్వాత ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేసి నిందితులను వేగంగా శిక్షించడం అవసరమే అయినప్పటికీ, అది వ్యాధికి ఇచ్చే నొప్పి నివారణ మాత్ర మాత్రమే. అసలు వ్యాధి మాత్రం పరీక్షా వ్యవస్థలోని బలహీనతలు, జవాబుదారీతనం లోపించడం, లాభాపేక్షతో పెరిగిన అక్రమ నెట్‌వర్క్‌లు. వాటిని నిర్మూలించకపోతే సమస్య మళ్లీ మళ్లీ పునరావృతమవుతూనే ఉంటుంది. దేశంలో ప్రతి సంవత్సరం కోట్లాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా ప్రవేశాలకోసం వివిధ పోటీ పరీక్షలు రాస్తున్నారు. ఈ పరీక్షలు వారి జీవితాలను నిర్ణయించే కీలక మలుపులు. అది ప్రతిభపై విశ్వాసానికి తూట్లు పొడవడం. నిజాయితీగా శ్రమించిన విద్యార్థిని, అక్రమ మార్గంలో ప్రశ్నాపత్రం సంపాదించిన వ్యక్తితో ఒకే స్థాయిలో నిలబెట్టడం. అంతకంటే పెద్ద అన్యాయం మరొకటి ఉండదు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా పలు పరీక్షల విషయంలో లీకేజీలు, అవకతవకలు, పునఃపరీక్షలు, న్యాయపోరాటాలు సాధారణ వార్తలుగా మారిపోయాయి. పరీక్ష ముగిసిన తర్వాత ఫలితాల కోసం ఎదురుచూడటానికి బదులు, 'లీక్ జరిగిందా?', 'పరీక్ష రద్దవుతుందా?', 'మళ్లీ పరీక్ష ఉంటుందా?' అనే సందేహాలతో విద్యార్థులు గడపాల్సివస్తోంది. ఇది పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా క్షీణిస్తున్నదనే ప్రమాదకర సంకేతం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలనే నిర్ణయం ప్రకటించడం స్వాగతించదగినదే. నేరస్థులకు శిక్ష తప్పదనే సందేశం వెళ్లాలి. విచారణలు సంవత్సరాల తరబడి సాగి నిందితులు శిక్ష తప్పించుకునే పరిస్థితి ఉండకూడదు. గతంలో శిక్షలు లేవా? చట్టాలు లేవా? ఉన్నా నేరాలు ఎందుకు ఆగలేదు? సమాధానం స్పష్టమే. సమస్య చట్టాల్లో కాదు; వాటి అమలులో, వ్యవస్థ నిర్వహణలో, పర్యవేక్షణలో ఉంది. ప్రశ్నాపత్రం లీక్ అనేది ఒక్క వ్యక్తి చేసే నేరం కాదు. ప్రశ్నాపత్రం తయారీ, ముద్రణ, భద్రత, రవాణా, నిల్వ, పంపిణీ, పరీక్షా కేంద్రాల నిర్వహణ – ఇలా అనేక దశల్లో వందలాది మంది పాల్గొంటారు. ఈ గొలుసులో ఒక్క లింకు బలహీనపడినా మొత్తం వ్యవస్థ కుప్పకూలుతుంది. అందువల్ల ప్రతి దశలో సాంకేతిక భద్రత, డిజిటల్ పర్యవేక్షణ, బాధ్యతల స్పష్టత, స్వతంత్ర ఆడిట్ వంటి సంస్కరణలు అత్యవసరం. మరో కీలక అంశం ప్రశ్నాపత్రాల లీకేజీల వెనుక ఉన్న అక్రమ ఆర్థిక వ్యవస్థ. ఒక ప్రశ్నాపత్రం లీక్ కావడం వెనుక లక్షల రూపాయలు కాదు, కొన్ని సందర్భాల్లో కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. కొందరు దీనిని లాభదాయకమైన వ్యాపారంగా మార్చుకున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాంటప్పుడు కేవలం లీక్ చేసిన వ్యక్తిని అరెస్టు చేయడం సరిపోదు. ఈ అక్రమ నెట్‌వర్క్‌లకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న వారిని, కుమ్మక్కైన అధికారులను, సంబంధిత సంస్థలను కూడా వెలికితీసి కఠినంగా శిక్షించాలి. అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి చర్యలు కూడా అవసరం. ఈ సంక్షోభంలో ఎక్కువ నష్టపోతున్నవారు విద్యార్థులే. ఒక పరీక్ష కోసం నెలలు, సంవత్సరాల పాటు సిద్ధమవుతారు. కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను భరిస్తూ కోచింగ్ ఫీజులు చెల్లిస్తాయి. ఉద్యోగం కోసం వయోపరిమితి దగ్గరపడుతున్న అభ్యర్థులకు ప్రతి పరీక్ష అమూల్యమైన అవకాశం.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**జిల్లాలో అత్యాధునిక సదుపాయాలతో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం**

**రఘునాథపాలెం లోని స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ బాలుర గురుకుల పాఠశాల నెలరోజుల లోపు అందుబాటులోకి రావాలి**

**విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక విద్యకు అనుగుణంగా అన్ని వసతుల కల్పన**

**ఖమ్మం నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ బాలుర గురుకుల పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం వైఎస్ఆర్ నగర్ ప్రధాన దారిలో రూ. 200 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్కూల్ నిర్మాణంలో హాస్టల్స్ భవనాలు, అకాడమిక్ బ్లాక్‌లు, డార్మిటరీ భవనం, వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, క్వార్టర్స్ నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌలిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రఘునాథపాలెం మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (బాలుర) గురుకుల పాఠశాల/కళాశాల భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. నెలరోజుల లోపు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

# ఆట

## విన్నర్లుగా ఇద్దరు భారత షూటర్లు

హాంగ్‌జౌలో జరుగుతున్న (ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్?) ప్రపంచ కప్ 2026లో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. 25 మీటర్ల పిస్టర్ ఈవెంట్? పోడియంపై ఇద్దరు భారత షూటర్లు విన్నర్లుగా నిలిచారు. సోమవారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో భారత షూటర్లు అద్భుత ప్రదర్శనను కొనసాగించారు. ఇందులో ఈషా సింగ్ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకం ముద్దాడింది. ఒలింపిక్ పతక విజేత సీనియర్ షూటర్ మను భాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకుంది. ప్రపంచ రికార్డు హోల్డర్ ఈషా సింగ్ ఫైనల్‌లో ఆరంభం నుంచే ఆధిపత్యం ప్రదర్శించింది. ఆమె పోటీ అంతటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, 50 షాట్‌లకు 40 పాయింట్లు సాధించింది. దీంతో ఆమె స్వర్ణ పతకం దక్కించుకుంది. 37 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన ఆతిథ్య చైనా షూటర్ యూ జాంగ్‌ను రజత పతకం గెలుచుకుంది. ఇక రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన మను భాకర్ కూడా ఈ పోటీలో ఫేవరెట్?గా దిగింది. అయితే ఆమె స్వర్ణం కోసం పోరాడగా, కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో ఆమె ఉత్తర కొరియాకు చెందిన హ్యోన్ జియోంగ్ పాక్‌ను ఎదుర్కొంది. డబుల్ షూట్ ఆఫ్‌లో హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో మను భాకర్ నెగ్గింది. దీంతో ఈ వరల్డ్?కప్?లో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది. ఈ విజయంపై కేంద్ర క్రీడల మంత్రి మన్?సుఖ్ మాండవియా హర్షం వ్యక్తం చేశారు. 'పోడియంపై భారత షూటర్లు. ఈ పోటీల్లో స్వర్ణం సాధించిన ఈషాకు, కాంస్యం దక్కించుకున్న మను భాకర్?కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ పట్ల భారతదేశం గర్వపడుతోంది' అని ఎక్స్?లో పోస్టు చేశారు. కాగా, ఈ సీజన్‌లో హాంగ్‌జౌలో ఈషా సింగ్‌కు ఇది రెండో ప్రపంచ కప్ స్వర్ణ పతకం కావడం విశేషం. ఆమె ఈ పోటీకి ముందు మే నెలలో జరిగిన మ్యూనిచ్ ప్రపంచ కప్‌లో 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ గెలుచుకుంది. అదే పోటీల్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లోనూ సత్తా చాటి రజత పతకాన్ని కూడా ముద్దాడింది. మరోవైపు, మను భాకర్‌కు ఈ సీజన్‌లో ఇదే వ్యక్తిగతంగా మొదటి పతకం. 2026లో ఆమె మ్యూనిచ్ ప్రపంచ కప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పతకం సాధించింది. హాంగ్‌జౌ ప్రపంచ కప్‌లో ఇప్పటివరకు ఆతిథ్య చైనా ఆరు స్వర్ణాలతో సహా 14 పతకాలను గెలుచుకొని పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. భారత్ మూడు పతకాలతో రెండో స్థానంలో కొనసాగుతోంది. తాజాగా ఇషా సింగ్ స్వర్ణం,



## కెప్టెన్సీ నాకు కొత్త కాదు: ఇషాన్ కిషన్

కెప్టెన్సీ తనకు కొత్త కాదని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. అండర్ 19 స్థాయి నుంచి తాను కెప్టెన్సీ చేస్తున్నానని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్ తుది జట్టులో రెండు మార్పులు చేసినట్లు వెల్లడించాడు. 'మా తుది జట్టులో రెండు మార్పులు చేశాం. ప్రఫుల్ హింగే జట్టులోకి వచ్చాడు. నేను చాలా కాలంగా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్నాను. గతంలో భారత అండర్-19 జట్టుతో పాటు నా రాష్ట్ర జట్టుకు కూడా కెప్టెన్‌గా వ్యవహరించాను. సారథ్యం ఆట పట్ల మరింత ఏకాగ్రతతో ఉంచడంతో పాటు పరిస్థితులపై మంచి అవగాహన ఉండేలా చేస్తుంది. కెప్టెన్సీ అనేది వ్యక్తిగత ప్రదర్శన కంటే జట్టు ప్రదర్శనకే ప్రాధాన్యతనిస్తుంది. జట్టు కోసం మరిన్ని విజయాలు సాధించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కెప్టెన్‌గా ఉంటూ జట్టు కోసం బాగా రాణిస్తే అది ఆటగాడి పరిణతిని చూపిస్తుంది. గత కొన్నేళ్లుగా సారథిగా నా ప్రదర్శన నేను మళ్ళీ భారత జట్టులోకి పునరాగమనం చేసేందుకు సహాయపడింది.' అని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు. మరోవైపు టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది మాకు కొత్త వికెట్. ఇది కొత్త వికెట్. ఇప్పటి వరకు వాడని పిచ్. కాబట్టి ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఉండే అవకాశం ఉంది. ఈ మైదానంలో మేం చాలా సార్లు లక్ష్యాలను ఛేదించాం. 2024లో తృటిలో ప్లే ఆఫ్స్ అవకాశం కోల్పోయాం. ఈసారి అలా జరగకూడదని కోరుకుంటున్నాం. తుది జట్టులో రెండు మార్పుల ఉన్నాయి. బ్రిజేష్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే వచ్చాడు. హెట్మెయర్‌కు విశ్రాంతి ఇచ్చి, ప్రిటోరియస్‌కు అవకాశం ఇస్తున్నాం. ఇక్కడి వరకు రావడం ఒక ప్రయాణంలా అనిపిస్తోంది. నేను చాలా కాలం సంజూ శాంసన్ భయ్యా ఆధ్వర్యంలో ఆడాను. ఆ తర్వాత సంగక్కర వ్యూహాత్మక విషయాల్లో నన్ను భాగస్వామిని చేస్తూ నా ఆటను మెరుగుపరిచారు. ఇప్పుడు ఆ బాధ్యతను నేను తీసుకున్నాను.

## రాజా ముత్తుపాండికి రజతం

కామన్వెల్త్ గేమ్స్-2026లో భారత వెయిట్‌లిఫ్టర్లు తమ సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన పురుషుల 65 కేజీల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ రాజా ముత్తుపాండి రజత పతకం సాధించాడు. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్ విభాగాల్లో కలిపి 286 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు. దీంతో గ్లాస్గోలో భారత్‌కు ఆ రోజే వెయిట్‌లిఫ్టింగ్‌లో మూడో పతకం లభించింది. తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల రాజా ముత్తుపాండి స్నాచ్‌లో 126 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. రెండు విభాగాల్లో కలిపి 286 కేజీల మొత్తం బరువుతో రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. విభాగంలో మలేషియాకు చెందిన అజ్నిల్ బిన్ బిడిన్ మహ్మద్ మొత్తం 299 కేజీలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డుతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణాన్ని గెలుచుకున్న ఘనత కూడా అతని ఖాతాలో చేరింది. రాజా ముత్తుపాండి విజయానికి వెనక సుదీర్ఘ పోరాటం ఉంది. 2019లో మోచేతి లిగమెంట్‌కు తీవ్రమైన గాయం కావడంతో అతని కెరీర్ సంక్షోభంలో పడింది. అనంతరం కరోనా మహమ్మారి కారణంగా పునరావాస ప్రక్రియ కూడా దెబ్బతింది. అంతేకాకుండా కొత్త బరువు విభాగాలకు మార్పు, భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ జెరెమీ లాల్?రిన్నుంగా ఎదుగుదలతో 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక కాలేకపోయాడు. అయితే 65 కేజీల విభాగం ప్రవేశపెట్టిన తర్వాత మళ్లీ జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. 2025 ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 299 కేజీలు ఎత్తి తొమ్మిదో స్థానంలో నిలవడం అతనికి ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తూ కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ విజయాన్ని తల్లిదండ్రులు, కోచ్ విజయ్ శర్మకు అంకితం చేస్తానని రాజా ముత్తుపాండి తెలిపాడు. అయితే స్వర్ణ పతకాన్ని అందుకోలేకపోవడం తనకు నిరాశ కలిగించిందని తెలిపాడు. కోచ్? తనపై పూర్తి విశ్వాసం ఉంచారని, కానీ ఆశించిన స్థాయిలో ప్రదర్శన ఇవ్వలేకపోయానని అన్నాడు. అయితే ఈ పోటీ నుంచి నేర్చుకున్న పాఠాలతో మరింత కష్టపడి శిక్షణ తీసుకుని భవిష్యత్తులో స్వర్ణం సాధించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశాడు. ఆదివారం భారత పతకాల ఖాతాలో చేరిన మూడు పతకాలు కూడా వెయిట్‌లిఫ్టింగ్ నుంచే రావడం విశేషం. అంతకుముందు మహిళల 48 కేజీల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. అలాగే పురుషుల 60 కేజీల విభాగంలో చనాంబం రిషికాంతా సింగ్ రజత పతకం సాధించి భారత్‌కు మరో విజయాన్ని అందించాడు. దీంతో వెయిట్‌లిఫ్టింగ్ మరోసారి భారత పతకాల వేటలో కీలక పాత్ర పోషించింది.

# హైదరాబాద్‌లో ఘనంగా ముగిసిన అఖిల భారత పోలీస్ జూడో క్లస్టర్ ఛాంపియన్‌షిప్--2026

:

అఖిల భారత పోలీసు క్రీడల నియంత్రణ బోర్డు (ఏఐపీఎస్‌సీబీ) ఆధ్వర్యంలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్‌ఎఫ్) నిర్వహించిన 11వ అఖిల భారత పోలీస్ జూడో క్లస్టర్ ఛాంపియన్‌షిప్--2026 గురువారం హైదరాబాద్‌లో ఘనంగా ముగిసింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా సి.వి. ఆనంద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర పోలీసు దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు చెందిన 36 జట్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంతో పాటు పోలీసు బలగాల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో అఖిల భారత పోలీసు క్రీడలకు తెలంగాణ పోలీసులు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దేశాన్ని ప్రపంచ క్రీడా శక్తిగా తీర్చిదిద్దే దిశగా క్రీడలు, దేహదారుఢ్యాన్ని ప్రతి పోలీసు సిబ్బంది దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. డీఐబీ ప్రతినిధి ఎస్. సంబంధన్ మాట్లాడుతూ దేశంలోని పోలీసు, భద్రతా బలగాల్లో క్రీడా ప్రతిభ గణనీయంగా పెరుగుతోందని అన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో 11 మంది పోలీసు సిబ్బంది భారత్‌కు ప్రాతినిధ్యం వహించారని, 2025--26 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో 109 పతకాలు, 2025 ప్రపంచ పోలీస్--ఫైర్ గేమ్స్‌లో 613 పతకాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. 2029 ప్రపంచ పోలీస్--ఫైర్ గేమ్స్‌కు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఐఎస్‌ఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ విజయ్ ప్రకాశ్ మాట్లాడుతూ




విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, పతకాలు సాధించని క్రీడాకారులు కూడా ఈ అనుభవాన్ని భవిష్యత్ విజయాలకు పునాదిగా మలచుకోవాలని సూచించారు. దేశ సరిహద్దులను కాపాడే భద్రతా బలగాలే అంతర్జాతీయ క్రీడల్లోనూ దేశానికి పతకాలు సాధించే సత్తా కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల సీఐఎస్‌ఎఫ్ చరిత్రలోనే అతిపెద్ద క్రీడాకారుల నియామక ప్రక్రియలో 179 మంది మహిళలతో కలిపి మొత్తం 332 మంది క్రీడాకారులను నియమించినట్లు వెల్లడించారు. పతకాల పట్టికలో 24 స్వర్ణాలు, 20 రజతాలు, 23 కాంస్య పతకాలతో మొత్తం 203 పాయింట్లు సాధించిన సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్బీ) ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. 198 పాయింట్లతో సీఐఎస్‌ఎఫ్ రెండో స్థానం, 139 పాయింట్లతో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) మూడో స్థానం దక్కించుకున్నాయి. జూలై 23 నుంచి 30 వరకు నిర్వహించిన ఈ ఛాంపియన్‌షిప్‌లో 36 కేంద్ర, రాష్ట్ర పోలీసు విభాగాలకు చెందిన సుమారు 1,600 మంది క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు. మొత్తం 470 పతకాలను ప్రదానం చేయగా, అందులో 119 స్వర్ణ, 119 రజత, 232 కాంస్య పతకాలు ఉన్నాయి. 28 విభాగాలు కనీసం ఒక్క పతకమైనా సాధించడం విశేషం. జూడో, వుషు, తైక్వాండో, పెంచక్ సిలాట్, కరాటే విభాగాల్లో విజేతలను సత్కరించిన నిర్వాహకులు, పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన అన్ని సంస్థలు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ దరఖాస్తులు త్వరగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



సాదాబైనామా, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, గ్రామాల రీసర్వే, ఎలక్టోరల్ ఎన్రోల్మెంట్ (ఎస్ఈఆర్) ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఘట్‌కేసర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పలు రికార్డులను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సాదాబైనామా, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, గ్రామాల రీసర్వే పనుల పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, పెండింగ్‌కు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సమగ్ర భూ రికార్డుల పోర్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూభారతి, సాదాబైనామా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ఎలక్టోరల్ ఎన్రోల్మెంట్ (ఎస్ఈఆర్) ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్‌తో పాటు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో సంచలనం.. చెప్పుతో కొట్టుకున్న కౌన్సిలర్ భర్త




జహీరాబాద్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ భర్త చెప్పుతో కొట్టుకున్న సంఘటన సంచలనం రేపింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా ఆయన భార్య పోటీ చేసి విజయం సాధించిన అనంతరం, కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి చైర్మన్ ఎన్నికలో కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల అనంతరం రెండు మున్సిపల్ సమావేశాలు జరిగినప్పటికీ తమ వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేక పోయిందని తెలిపారు. కనీసం తాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించ లేక పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్ ఎన్నికలో మద్దతు ఇచ్చి ఘోరమైన తప్పు చేశామని పేర్కొంటూ, రాంనగర్ కౌన్సిలర్ సోనీ భర్త యిర్మీయా మున్సిపల్ కార్యాలయం ముందు మీడియా సమక్షంలో చెప్పుతో తనను తాను కొట్టుకున్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పరిరక్షణ మన బాధ్యత: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేల కోట్ల రూపాయల వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను అభివృద్ధి చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణ, భద్రత, పరిరక్షణపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించడం తో పాటు కొత్త లిఫ్టులను కూడా ఏర్పాటు చేసిందన్నారు. నియోజకవర్గంలోని 35 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు రైతులు కమిటీలు ఏర్పాటు చేసుకుని రాజకీయాలకు అతీతంగా వాటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఎల్‌నినో



ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ప్రాధాన్యం మరింత పెరిగిందన్నారు. లిఫ్టుల భద్రతపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి లిఫ్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అధికారులు, రైతులు కలిసి వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో పనిచేయాలని, దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. జిల్లా ఎస్పీ కే. నరసింహ మాట్లాడుతూ అన్నదాత సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పరిరక్షించడం రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులందరి బాధ్యత అని పేర్కొన్నారు. నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే దొంగతనాలు జరుగుతున్నాయని, ప్రతి లిఫ్ట్ వద్ద సీసీ కెమెరాలు, ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తే వాటిని నివారించవచ్చని తెలిపారు. భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు ఉన్న ప్రాంతాల్లో పటిష్టమైన రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సదస్సులో కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ నాగభూషణం, ఈఈ రామ్ కిషోర్, సత్యనారాయణ, హుజూర్‌నగర్ సీఐ జి. చరణ్‌రాజు, తహసీల్దార్ కవిత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి:మంత్రి కోమటిరెడ్డి

రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాల నేపథ్యంలో రోడ్లు, వంతెనలు, కల్వర్టుల పరిస్థితిపై ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్‌అండ్‌బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేలు, కల్వర్టుల పరిస్థితిపై ఆరా తీసిన మంత్రి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని, నీటిలో మునిగిన కల్వర్టులు, లోలెవల్ కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని



అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, వంతెనల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉండాలని, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, నీటి పారుదల శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ సిద్ధం చేసి సమర్పించాలని, క్షేత్రస్థాయి ఇంజనీర్లతో ప్రతిరోజూ మొబైల్ ఫోన్ ద్వారా సమీక్ష నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్‌సీ స్థాయి నుంచి ఏఈ స్థాయి వరకు అన్ని స్థాయిల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి భారీ వర్షాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు.

## ఎగుమతుల ప్రోత్సాహానికి మెగా అవగాహన కార్యక్రమం

జిల్లాలో ఎగుమతులను ప్రోత్సహించడంతో పాటు ఇప్పటికే ఉన్న పరిశ్రమలు తమ ఉత్పత్తులను విదేశీ మార్కెట్లకు ఎగుమతి చేసేలా ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎగుమతుల విస్తరణకు సంబంధించిన పలు




అంశాలపై పరిశ్రమలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో రంగారెడ్డి జిల్లా వ్యూహాత్మక స్థానాన్ని ఆక్రమించి, రాష్ట్రంలోని ప్రధాన పారిశ్రామిక, ఎగుమతి ఆధారిత జిల్లాల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం వల్ల మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యం గల మానవ వనరులు, పరిశోధనా సంస్థలు, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సులభ ప్రాప్యత వంటి అనేక ప్రయోజనాలు జిల్లాకు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఐటీ, ఐటీఈఎస్, రక్షణ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ మెటీరియల్స్, సోలార్ ప్యానెల్స్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ ఆధారిత పరిశ్రమల్లో జిల్లా బలమైన స్థానం సంపాదించిందని తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ సమన్వయం తో 'డిస్ట్రిక్ట్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో జాయింట్ డీజీఎఫ్‌టీఈ ఎస్.ఎ. చవాన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎం. శ్రీలక్ష్మి, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. సుమతి, ఏపీఈడీఏ, వాల్‌మార్ట్, ఇండియా పోస్ట్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, ఎగుమతి విధానాలు, అంతర్జాతీయ మార్కెటింగ్ అవకాశాలు, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక సహాయం, ఇ-కామర్స్ ద్వారా వ్యాపార విస్తరణ వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. అలాగే ఎగుమతుల సమయంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిపై వివరణ ఇవ్వడంతో పాటు సందేహాలను నివృత్తి చేశారు.

## లష్కర్ బోనాల ఉత్సవాలకు గవర్నర్‌కు ఆహ్వానం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న ఆషాఢ బోనాల (లష్కర్ బోనాలు) ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని గవర్నర్‌ను ఆహ్వానించారు. ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు గవర్నర్‌కు ఆహ్వాన పత్రికను చదివి వినిపించారు. బోనాల ఉత్సవాల విశిష్టతను వివరించి, ఈ వేడుకలకు హాజరై భక్తులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరెక్టర్



హనుమంతరావు, ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఈవో, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి తదితరులు మంత్రి కొండా సురేఖ వెంట పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో మౌలిక వసతులకు పెద్దపీట: మంత్రి సీతక్క

రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో వంద శాతం మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గత ఏడాది కాలంలోనే 5,938 అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్లు, 3,815 కేంద్రాలకు తాగునీటి సదుపాయం, 14,271 కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు. రాష్ట్ర సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. శాఖ కార్యదర్శి శృతి ఓజా, జాయింట్ డైరెక్టర్ మోతి తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులు, సిబ్బంది నియామకాలు, చిన్నారుల పోషకాహారం, పాఠశాల పూర్వ విద్య, దత్తత కేంద్రాలు, బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మిగిలిన టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారంపై నమూనా సర్వే నిర్వహించి, దాని ఆధారంగా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. అలాగే అంగన్వాడీ చిన్నారులకు పాలు, బ్రేక్‌ఫాస్ట్ అందించే పథకాన్ని అన్ని జిల్లాల్లో తక్షణమే అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా టీచర్లు, ఆయాలతో ప్రత్యేక సదస్సులు నిర్వహించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. టీచర్లు, ఆయాల ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు యూనిఫాంలను అక్టోబర్ తొలి వారంలోగా అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిప్లొమా సర్టిఫికెట్లు అందించే ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆహ్లాదకరమైన రంగులతో పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని మంత్రి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే కేంద్రాలను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలించి చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలో తల్లులు పిల్లలకు పాలిచ్చేందుకు ఇప్పటికే 54 "తల్లి ఒడి" కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించగా, అవసరమైన అన్ని జిల్లాల్లో ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని, తెలంగాణను బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు లాప్స్ కాకుండా పూర్తిస్థాయిలో వినియోగించాలని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా సంక్షేమ అధికారులు అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లను క్రమం తప్పకుండా సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని, వాటిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.



# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద ప్రవాహం: దిగువ ప్రాంత ప్రజలకు హై అలెర్ట్



**రామగుండం (ప్రత్యేక ప్రతినిధి): జూలై 30**

కడెం ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడం, అలాగే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎగువన ఉన్న పరివాహక ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తుండటంతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రామగుండం విభాగం నం.7 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) పి. రవీంద్ర చారీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వరద నీటి ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున, ముఖ్యంగా ప్రాజెక్టు దిగువన ఉన్న గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు మరియు పల్లెకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ నది ఒడ్డుకు లేదా నదీ ప్రవాహంలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులు ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అలాగే పోలీస్, రెవెన్యూ మరియు ఇతర ప్రజాప్రతినిధులు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ దిగువ గ్రామాల ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే చర్యలు చేపట్టేలా స్థానిక యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని సూచించారు.

# భీమారంలో జలమయమైన జాతీయ రహదారి:

**భీమారం (మంచిర్యాల): జూలై 30**





భీమారం మండల కేంద్రంలోని ఆరేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి జాతీయ రహదారి ఎన్‌హెచ్ -63 జలమయమై తీవ్ర రాకపోకల విఘాతం ఏర్పడింది. భీమారం నేషనల్ హైవే నుండి ఊర చెరువుకు కలిపి ఉన్న ప్రధాన మోరీ రోడ్డు పక్కన ఉన్న నాలీల నుండి నీరు బయటకు వెళ్ళే ద్వారం వద్ద పూర్తిగా పూడిక పేరుకుపోవడం, బండరాళ్లు ఉండడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఎగువ ప్రాంతమైన అవడం క్రాస్ రోడ్డు నుండి భారీగా వచ్చిన వర్షపు నీరు ప్రవాహ మార్గం లేక ఇక్కడే నిలిచిపోయింది. దీంతో ఒక్కసారిగా ప్రధాన రహదారి అంతా చెరువును తలపించేలా నీటితో మునిగిపోయింది. ఈ అకస్మాత్తు ప్రవాహం వల్ల అవడం క్రాస్ రోడ్డు వైపు ఉన్న పలు ఇళ్లు మరియు లోతట్టు ప్రాంతాలు నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితి తీవ్రతను గమనించిన గ్రామ పంచాయతీ అధికారులు మరియు పోలీస్ శాఖాధికారులు తక్షణమే స్పందించారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే జేసీబీ యంత్రాన్ని మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని రప్పించి, నాలీలకు అడ్డుగా ఉన్న బండరాళ్లను, పూడికను అత్యంత వేగంగా తొలగించారు. నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగిపోవడంతో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు వేగంగా ఊర చెరువు వైపు వెళ్ళిపోయింది. సమస్య తలెత్తిన వెంటనే స్పందించి ప్రమాదాన్ని నివారించిన గ్రామ పంచాయతీ సిబ్బందికి, సహకరించిన పోలీస్ శాఖాధికారులకు స్థానిక ప్రజలు, లోతట్టు ప్రాంత వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగస్టులో మూడు నెలల సన్నబియ్యం ఒకేసారి పంపిణీ.

**అర్జున్ సమాచారం జులై 30 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల: జిల్లాలోని అర్హులైన రేషన్ కార్డుదారులకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన మూడు నెలల సన్నబియ్యాన్ని ఒకేసారి చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తెలిపారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని వెంటనే పరిష్కరించి పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నందున అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి మూడు నెలల బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగుతుందని, రేషన్ కార్డుదారులు ఆందోళన చెందకుండా తమకు అనుకూలమైన సమయంలో సంబంధిత చౌక ధరల దుకాణానికి వెళ్లి బియ్యాన్ని తీసుకోవాలని సూచించారు. పంపిణీ కార్యక్రమాన్ని మండల స్థాయిలో తహసీల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం రెండు లక్షల యాభై ఏడు వేల రెండు వందల యాభై ఒకటి రేషన్ కార్డులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందజేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి మళ్లించి విక్రయిస్తే సంబంధిత డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతి రద్దు చేసి నేర కేసు నమోదు చేస్తారని హెచ్చరించారు. రేషన్ కార్డుదారులు బియ్యాన్ని విక్రయించినా వారి రేషన్ కార్డు రద్దు చేసి నేర కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.



# తెలంగాణ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా పెద్దెల్లా చంద్రకాంత్ నియామకం

**అర్జున్ సమాచారం జులై 30 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల:కరీంనగర్ పట్టణంలో గురువారం నిర్వహించిన తెలంగాణ జనతా పార్టీ కార్యక్రమంలో పార్టీ అనుబంధ తెలంగాణ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా పెద్దెల్లా చంద్రకాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని, కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పెద్దెల్లా చంద్రకాంత్‌కు సూచించారు. పెద్దెల్లా చంద్రకాంత్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులను సంఘటితం చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ నియామకంపై పార్టీ నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దెల్లా చంద్రకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి: అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు

ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ, హౌసింగ్, సమాచార ఽ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గత రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, రానున్న రెండు రోజుల వాతావరణ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, వర్షాల ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా




చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో సుమారు 30 శాతం ఉన్న వర్షపాతం లోటు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దాదాపు సాధారణ స్థాయికి చేరుకుందని మంత్రి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జూలై 30, 31 తేదీల్లో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలెర్ట్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. అలాగే నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించినట్లు పేర్కొన్నారు. రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే కసిరెడ్డి

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు ఎలాంటి రాజీ పడకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో సుజాత అధ్యక్షతన నిర్వహించిన మండల సభలో ఎమ్మెల్యేతో పాటు మండల ప్రత్యేక అధికారి పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశు




ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యతకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయాలని, ప్రతి శాఖ అధికారి, ప్రజాప్రతినిధి, సర్పంచ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్, ఎస్ఐ వరప్రసాద్, కడ్తాల్ సర్పంచ్ రాయకంటి భిక్షపతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రూ.76.45 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం: మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 76.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మల్కాజిగిరి నగరపాలక సంస్థ పరిధిలోని రామంతపూర్, వెంకట్రెడ్డి నగర్, చిల్కానగర్, ఉప్పల్, చర్లపల్లి తదితర డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీలు, ఉప్పల్ బస్‌స్టాప్ అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల పనులను డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. 2034 వరకు దీర్ఘకాలిక ప్రణాళికతో నగరాభివృద్ధి చేపడుతున్నామని, భవిష్యత్తులో వరదలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఆధునిక వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉప్పల్‌లో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పునఃప్రారంభించి వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని చెప్పారు. మెట్రో రైలు విస్తరణపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మెట్రో తొలి దశ ప్రారంభమైందని, ప్రస్తుతం మెట్రో ఫేజ్-2 అమలుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా తగిన సహకారం లభించలేదని పేర్కొన్నారు. జంట నగరాల ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మెట్రో ఫేజ్-2, మూసీ ప్రక్షాళన వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీఎచ్‌సీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# కొడుకుతో బీచ్‌లో మాస్ స్టెప్పులు వేసిన ప్రభుదేవా..

భారతీయ సినీ పరిశ్రమలో డ్యాన్స్‌కు కొత్త నిర్వచనం చెప్పిన లెజెండరీ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు ప్రభుదేవా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఈసారి ఆయన వార్తల్లో నిలవడానికి కారణం ఏ సినిమా కాదు.. తన కుమారుడు రిషి రాఘవేందర్ దేవాతో కలిసి చేసిన ఓ డ్యాన్స్ వీడియో. సముద్ర తీరంలో తండ్రీకొడుకులు కలిసి వేసిన మాస్ స్టెప్పులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రభుదేవా తన కుమారుడు రిషితో కలిసి బీచ్‌లో సరదాగా గడిపిన సమయంలో, తన కెరీర్‌లో చిరస్థాయిగా నిలిచిపోయిన 'కాదలన్' (తెలుగులో 'ప్రేమికుడు') సినిమాలోని సూపర్ హిట్ 'పేట్టా రాప్' పాటకు డ్యాన్స్ చేశారు. ఒకే రకమైన స్టెప్పులు, అద్భుతమైన సమన్వయం, ఎనర్జీతో ఇద్దరూ చేసిన ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంటోంది.



# 'వారణాసి' షూటింగ్‌కు బ్రేక్.. ఏఎంబీ సినిమాస్‌లో ప్రియాంక కపుల్‌తో మహేష్ సందడి

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక పాన్–వరల్డ్ చిత్రం వారణాసిపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తొలిసారి కలిసి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ తుది దశకు చేరుకోగా, షూటింగ్ గ్యాప్‌లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, నిక్ జోనాస్ కలిసి కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కొద్ది రోజులుగా ప్రియాంక చోప్రా తన భర్త, హాలీవుడ్ సింగర్ నిక్ జోనాస్‌తో కలిసి హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ మహేష్ బాబు సొంత మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్‌కి వెళ్లారు. ప్రత్యేక అతిథులుగా వచ్చిన వారికి మహేష్ బాబు స్వయంగా ఆతిథ్యం ఇవ్వగా, ముగ్గురూ కలిసి ఏఎంబీ లాంజ్‌లో దిగిన ఫోటో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది.

# పల్లబురుసు పంచే వినోదం

తెలంగాణ గ్రామీణ కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'పల్లబురుసు'. 'బలగం'ఫేమ్ సుధాకర్ రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన పాత్రధారులు. ఉదయ్‌చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను హీరో నాగచైతన్య విడుదల చేశారు. వేపపుల్లతో పళ్లు తోముకుంటూ పొలాల వెంట నడుస్తూ పోతున్న పెద్దాయన సుధాకర్ రెడ్డిని చూసి గ్రామ యువకులు 'తాత.. ఇంకా పళ్లబురుసు తీయలే' అని అడగటం, మరో యువకుడు 'ఏం తాత.. మళ్ల యాప బురుసు పెట్టివవ్..' అంటూ ఆటపట్టించే సన్నివేశాలతో టీజర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది.పల్లెటూరి మనుషులు, అక్కడి వాతావరణం, విచిత్రమైన పాత్రలతో ఆకట్టుకుంది. తెలంగాణ పల్లె నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని, ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.






# తెలుగులో సొంత డబ్బింగ్

పరభాషా నాయికలు తెలుగులో డబ్బింగ్ చెప్పడం ఇప్పుడు మామూలు విషయంగా మారింది. నిత్యామీనన్, సమంత, రాశీఖన్నా వంటి అగ్ర తారలు తెలుగులో ఓన్ డబ్బింగ్‌తో ప్రేక్షకుల్ని మెప్పించారు. సొంత గొంతు వల్లే తమ పాత్రలకు సహజత్వం వస్తుందని చాలా మంది నాయికలు నమ్ముతున్నారు. తాజాగా వారి బాటలో అడుగులు వేయనుంది గ్లోబల్‌స్టార్ ప్రియాంకచోప్రా. 'వారణాసి' చిత్రంలో ఈ భామ సొంత గొంతును వినిపించబోతున్నదని ఫిల్మ్‌నగర్ టాక్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్‌పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఓవైపు షూటింగ్‌తో పాటు సమాంతరంగా పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌ని కూడా పూర్తిచేస్తున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ నేపథ్యంలో సొంత డబ్బింగ్ కోసం ప్రియాంకచోప్రా సిద్ధమవుతున్నదని, ఓ ట్యూటర్ సహాయంతో తెలుగుపై పట్టుసాధించేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నదని తెలిసింది. దర్శకుడు రాజమౌళి సైతం ప్రియాంకచోప్రాను ఓన్ డబ్బింగ్ కోసం ప్రోత్సహిస్తున్నారట.



# గారాల తనయ సంపూర్ణ

వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేశారు. ఇటీవలే చిట్టిబాబు పాత్రలో వెంకటేష్‌ను, స్వర్ణ పాత్రలో కథానాయిక శ్రీనిధిశెట్టిని పరిచయం చేసిన విషయం తెలిసిందే.బుధవారం 'సంపూర్ణ' పాత్రలో యువినా పార్థవిని ఇంట్రడ్యూస్ చేస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు, స్వర్ణ దంపతుల గారాల కూతురిగా సంపూర్ణ కనిపిస్తుందని.. అల్లరి, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన ఆమె పాత్ర నవ్వుల్ని పండిస్తుందని, కుటుంబంలో అనుకోని సంఘటనలకు కూడా కారణమవుతుందని మేకర్స్ తెలిపారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## వర్షాలకు ఇంటి గోడ కూలింది

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్.. ప్రభుత్వ సహాయం అందిస్తామని హామీ



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 30**

కమాన్‌పూర్ మండల పరిధిలోని పేరపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల సంధ్యారాణి ఇంటి గోడ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కూలిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య, జీపీఓ అశోక్, పంచాయతీ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన పాత గోడలు, ఇళ్ల సమీపంలో ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల భద్రతకు సహకరించాలని ఆయన కోరారు.

## ఆలుగామ క్షతగాత్రుల పరామర్శ.: మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల జిల్లా అర్జున్ సమాచార ప్రతినిధి,: జూలై 30**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆలుగామ గ్రామంలో భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలి తీవ్రంగా గాయపడి, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లిన ఆయన బాధితులను కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా మంత్రి వివేక్ వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇల్లు కూలి సర్వం కోల్పోయిన బాధితుల కుటుంబానికి ప్రభుత్వ పరంగా పూర్తి అండగా ఉంటామని, తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇస్తూ భరోసా కల్పించారు.రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి వివేక్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎవరూ కూడా పురాతన మరియు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని సూచించారు. వర్షాల తీవ్రత దృష్ట్యా క్షేత్రస్థాయి అధికారులంతా నిరంతరం అందుబాటులో ఉంటూ తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా చెన్నూరులో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు తలెత్తితే తక్షణమే హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## సపాయి కార్మికులకు టోపీలు, రెయిన్‌కోట్లు పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 30**

కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ సపాయి కార్మికులకు రాజరాజేశ్వర కిరాణం జనరల్ స్టోర్ యజమాని నిమ్మతి రమేష్ టోపీలు, రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. తన తండ్రి స్వర్గీయ నిమ్మతి భీమయ్య స్మారకార్థం ఈ సామగ్రిని అందజేసినట్లు తెలిపారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల్లో సపాయి కార్మికులు విధులు నిర్వహిస్తున్న విషయాన్ని గమనించి వారికి ఉపయోగపడేలా టోపీలు, రెయిన్‌కోట్లు అందజేసినట్లు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవునూరి శంకర్, అవునూరి ఆనందం, ఇరుగు రాళ్ల నరేష్, ఇరుగు రాళ్ల వంశీ, దామెర శంకర్, పులిపాక స్వరూపలకు టోపీలు, రెయిన్‌కోట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వడ్లకొండ సతీష్ పాల్గొన్నారు.



# కులవివక్షకు తావిస్తే కఠిన చర్యలు

### పౌర హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి: తహసిల్దార్ ముస్త్యాల వాసంతి



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 30**

గ్రామాల్లో కులవివక్షకు తావిస్తే కఠిన చర్యలు తప్పవని కమాన్‌పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి హెచ్చరించారు. గురువారం కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ముస్త్యాల వాసంతి మాట్లాడుతూ పౌర హక్కులు, సంబంధిత చట్టాలపై ప్రజలకు అవగాహన ఉండాలని అన్నారు. సమాజంలో కుల, మత భేదాలు లేకుండా అందరూ సమానత్వంతో మెలిగి తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఆలయాల్లో దళితుల ప్రవేశాన్ని అడ్డుకుంటే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుల వివక్షను పూర్తిగా విడనాడి గ్రామాల్లో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, ఏఎస్ఐ బాలాజీ నాయక్, గ్రామ పంచాయతీ అధికారి అశోక్, గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య, ఉప సర్పంచ్ ఎరుకల పల్లవి, వార్డు సభ్యులు భోగే రవితేజ, మాటూరి నరేష్, రావుల స్రవంతి, పోలుదాసరి రజిత, ఆకుల సరిత, గుర్రాల కృష్ణస్వామి, జంగాపల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతోంది

### రైతులు, విద్యార్థులు, వృద్ధులు, వితంతువుల సమస్యలను విస్మరిస్తోందని బీజేపీ విమర్శ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 30:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనను పూర్తిగా విస్మరించి రైతులు, విద్యార్థులు, వృద్ధులు, వితంతువులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని బీజేపీ మంథని పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఆరోపించారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై తీవ్ర విమర్శలు చేశారు. కొత్త వృద్ధాప్య, వితంతు పెన్షన్ల మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అర్హులైన వేలాది మంది నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.




గత ప్రభుత్వం రెండేళ్ల పాటు, ప్రస్తుత ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం చేయడంతో కొత్త పెన్షన్ దారులు నాలుగున్నరేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు ఆలస్యమవడంతో పేద కుటుంబాల విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయని అన్నారు. రైతులకు సంబంధించిన రైతు బీమా, రైతుబంధు పథకాల అమలులో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. రైతు బీమా కోసం ఎల్‌ఐసీకి చెల్లించాల్సిన నిధులు చెల్లించకపోవడంతో మరణించిన రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సాయం అందడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కాలయాపన చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో కలిసి బీజేపీ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని సామల అశోక్ హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్లను మంజూరు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేసి, రైతు బీమా, రైతుబంధు నిధులను సకాలంలో అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..జైపూర్ పోలీసుల విజ్ఞప్తి..

**అర్జున్ సమాచారం జులై 30 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల మండల విభాగం జైపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో వరద నీరు రహదారులపైకి చేరడంతో ప్రమాదకర మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఉప పరిశీలకుడు భూమేష్ సూచించారు.భారీ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు, చెరువులు, నదుల్లో వరద ప్రవాహం అధికంగా ఉన్నందున వాటి సమీపానికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దని హెచ్చరించారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.వర్షాల కారణంగా రహదారులు జారుడుగా మారే అవకాశం ఉన్నందున వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచించారు. పిల్లలు, యువత గోదావరి నది, చెరువుల వద్దకు వెళ్లి చిత్రాలు దిగడం,



ఈత కొట్టడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు.విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అత్యవసర సహాయం అవసరమైతే వంద అత్యవసర సేవలకు లేదా సమీప పోలీసు అధికారులను సంప్రదించాలని జైపూర్ ఉప పరిశీలకుడు భూమేష్ విజ్ఞప్తి చేశారు.

## తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడిగా భైర్నెని అశోక్ నియామకం.

**అర్జున్ సమాచారం జులై 30 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**



జైపూర్:మండలం నర్వ గ్రామానికి చెందిన భైర్నెని అశోక్‌ను తుడుందెబ్బ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజి రాజన్న, రాష్ట్ర నాయకులు నియమించారు.ఈ సందర్భంగా భైర్నెని అశోక్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ, ఆదివాసీ చట్టాల అమలు కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. వీర విప్లవయోధుడు కొమురం భీమ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆదివాసీ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఎనిమిది సంవత్సరాలు గడిచినా ఆదివాసీలు ఇంకా తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన పరిస్థితి కొనసాగడం బాధాకరమని పేర్కొన్నారు. ఆదివాసీల సంక్షేమం, భూ హక్కులు, అటవీ హక్కులు, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణకు తుడుందెబ్బ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.

## సమృద్ధిగా వర్షాలు కురువాలి.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..

**మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రుల ప్రత్యేక పూజలు**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 30**

సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా వేములవాడ లో గురువారం పర్యటించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మంత్రులకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ సంజయ్ కుమార్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి.. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జూలై 30వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు సత్వర సద్యఃసువృష్టి (సకాల వర్షప్రాప్తి) కోసం ఋష్యశృంగ ప్రతిష్ఠ, వరుణయాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు యాగశాలలో వరుణయాగాన్ని అధికారికంగా ప్రారంభించారు. భీమేశ్వర సదన్‌లోని ఈశాన్య మూలలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారు శాలువాలతో మంత్రులను సత్కరించి ఆహ్వానించారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు బండ్ పార్క్ ను మంత్రులు తుమ్మల, నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజయ్, మేడిపల్లి సత్యంలతో కలిసి ప్రారంభించారు. వేములవాడ బస్ స్టాండ్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన మంత్రులు వేములవాడ నుంచి బాసరకు నూతన బస్ సర్వీస్ను మంత్రులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌరవ మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, వరుణయాగం అనేది కేవలం ఆధ్యాత్మిక క్రతువే కాకుండా లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే మహోన్నత వైదిక సంప్రదాయమని పేర్కొన్నారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం ద్వారా చెరువులు, కుంటలు, జలాశయాలు నిండిపోతాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు బాగా పండుతాయని తెలిపారు.సమృద్ధిగా వర్షాలు కురిస్తే రైతులు ఆర్థికంగా బలోపేతం అవడంతో పాటు రాష్ట్రం వ్యవసాయరంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని, ప్రజలకు తాగునీటి సమస్యలు తీరడంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా నెలకొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ సస్యశ్యామలంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తూ ఈ వరుణయాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవి, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.